# NFTE - BSNL

(Regd. No.4906)

Andhra pradesh circle branch - Vijayawada -4






**సర్క్యులర్ నెం.4/2022**

# BSNL DIRECT RECTT. SUPERANNUATION PENSION SCHEME (SPS) GUIDELINES

డియర్ కామ్రేడ్స్,

**BSNL** డైరెక్ట్ రిక్రూట్స్ కొరకు కార్పోరేట్ ఆఫీసు వారు సూపర్ యాన్యూయేషన్ పెన్షన్ స్కీమును తేది 05-05-2016 నుండి ప్రవేశపెట్టటం జరిగింది. దానికి సంబంధించిన సూచనలు ఎప్పటికప్పుడు కార్పోరేట్ అకౌంట్స్ బ్రాంచి నుండి విడుదల చేస్తున్నాను. కొంతమంది ఈ స్కీముకు అర్హత కల్గిన ఉద్యోగులు రిటైర్ లేదా చనిపోయిన వారి క్లైములు **SPS** క్రింద ప్రాసెస్ చేయాల్సి ఉన్నట్లుగా తెలుస్తుంది. అని కార్పోరేట్ ఆఫీసు లెటరు నెం. **BSNL CO-A/12/4/2021-ESTAB Dt 14-1-2022** ద్వారా అట్టి క్లైయింలు మేనేజ్‌మెంట్ ఫండ్ అథారిటీ అయిన **LIC** ద్వారా పరిష్కరింపచేయటానికని, కొన్ని సంబంధిత ఫారాలుతో మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రతి సర్కిల్, యూనిట్ నుండి **SPS** కేసుల క్లైయింలు **BSNL** కార్పోరేట్ ఆఫీసు కు పంపటానికి **AO/SDE Cadre** కు తక్కువకాని వార్ని "నోడల్ అధికారి" గా నియమించాలి. (నోడల్ అధికారులను నియమించాలని ఇప్పటి వరకు అర్హత కలిగిన ఉద్యోగి సూపర్ యాన్యుయేషన్ మరియు **VRS** లో రిటైర్ అయిన లేదా చనిపోయిన వారి క్లైయింలు పెంటింగులో ఉన్నవి పరిశీలించి, చర్యలు తీసుకోవటానికి నోడల్ అధికారులను వెంటనే నియమించాలని **NFTE AP** సర్కిల్ యూనియన్ **CGMT** వారికి ఉత్తరం ద్వారా తేది. 27-1-2022న కోరటం జరిగింది)

**ఈ స్కీములోని ముఖ్యాంశాలును ఒకసారి పరిశీలిద్దాం**

**A)** రిటైర్ అయిన లేదా చనిపోయిన ఉద్యోగి క్లైం పేపర్లు చివరగా పనిచేసిన యూనిట్ నుంచే సమర్పించాలి.

**B)** ఉన్న ఆప్షన్‌లలో నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చు. ఒకసారి ఇచ్చిన ఆప్షనే ఫైనల్. ఆప్షన్ మార్చుకొనే అంశం **LIC** వారి పరిధిలోనే ఉంటుంది. **BSNL** కు ఏమాత్రం సంబంధం ఉండదు.

**C)** పూర్తి చేసిన క్లైయిం పేపర్లు నోడల్ ఆఫీసరు పూర్తిగా పరిశీలించిన తరువాతనే కార్పోరేట్ ఆఫీసుకు తదుపరి ప్రాసెస్ కొరకు పంపాలి.

అలా వచ్చిన ఫారాలను ఎష్టాబ్లిష్ బ్రాంచి వారు అసంపూర్తిగా ఉంటే తిప్పి పంపుతారు. సరిగా ఉంటే కార్పోరేట్ అకౌంట్స్ బ్రాంచికి పంపి, ఉద్యోగికి చెల్లించిన కంట్రిబ్యూషన్ మొత్తాలకు సర్టిఫైచేసి వివరాలతో **LIC** వారికి పంపటం జరుగుతుంది.

## SPS RULES ను ఒకసారి పరిశీలిద్దాం.

1. **BSNL** లో నియమించబడ్డ ఉద్యోగులకు పెన్షన్ ఇచ్చేందుకు రూపొందించిన ఈ పథకం ప్రకారం **BSNL** మేనేజ్‌మెంట్ ఉద్యోగి మూల వేతనం మరియు ఐడిఏ మొత్తం మీద 5% ఈ ఫండ్ కు చెల్లిస్తారు.
2. ఉద్యోగి ఈ ఫండ్‌కు ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరంలేదు.
3. ఈ పథకం తేది. 05-05-2016 నుండి అమలులోకి వస్తుంది.
4. **BSNL** లో నియమించబడి 45 ఏళ్ల వయస్సులోపు ఉన్నవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. (**SPS** ట్రస్టు రూల్స్)
5. వేరే పి.యస్.యులో ఇదేరకమైన పెన్షన్ స్కీము ఉండి **BSNL** లో నియమించబడితే వారికి కూడా వర్తిస్తుంది.
6. ఒకవేళ రాజీనామా చేసి వేరే ప్రభుత్వరంగ సంస్థలోకి వెళ్ళితే అక్కడ కూడా ఇలాంటి పథకం ఉంటే అప్పటి వరకు ఉద్యోగి పేరుతో ఉన్న మొత్తం బదిలీ చేస్తారు.
7. వేరే పిఎస్‌యు లో ఇలాంటి పథకం లేకపోయినా, ఉద్యోగి పిఎస్‌యు కాకుండా వేరే సంస్థలో చేరినా ఈ మొత్తం ఇవ్వరు.
8. ఈ పథకంలో పెన్షన్ పొందటానికి కనీసం 15 ఏళ్ళు ఈ పథకంలో కొనసాగాల్సి ఉంటుంది.
9. ఉద్యోగి చనిపోయినా, లేదా సంపూర్ణ అవయవలోపం కలిగినా 15 ఏళ్ల సర్వీసు లేకపోయినా పెన్షన్ వస్తుంది.
10. ఉద్యోగి ఆరోగ్యపరంగా ఏదైనా రోగానికి లోనై ఉద్యోగం చేయలేదు అని జిల్లా వైద్యశాఖ నిర్ణయించినా పెన్షన్ వస్తుంది.

11. ఉద్యోగి 15 ఏళ్లు ఈ పథకంలో లేకుండా రాజీనామా చేసి వెళ్లిపోతే ఉద్యోగి పేరు మీద ఉన్న డబ్బు BSNL కు మాత్రమే చెల్లిస్తారు.

12. క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఉద్యోగి తొలగించబడినా BSNL కే డబ్బులు చెల్లిస్తారు.

13. ఉద్యోగిపై డిసిప్లినరీ కేసు ఉంటే కేసు నిర్ణయించమడేదాక పెన్షన్ చెల్లింపు నిలిపివేస్తారు.

14. ఉద్యోగి కనబడకుండాపోతే ఒక ఏడాది తర్వాత పోలీసుకేసు పెట్టి, ఎఫ్.ఐ.ఆర్. ప్రకారం పెన్షన్ చెల్లింపు ఉంటుంది.

15. ఈ పెన్షన్ పథకం నిలిపి వేయడానికి, చెల్లించే మొత్తం తగ్గించడానికి BSNL కు అధికారం ఉంటుంది.

16. ఉద్యోగి తన పేరు మీద ఎంత మొత్తం ఉందో చూసుకోవడానికి మాస్టర్ పాలసీ నెంబర్, కస్టమర్ కోడ్‌ను టైపుచేసి వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.

17. పెన్షన్ పొందటానికి పెట్టుకోవాల్సిన పెన్షన్ ఫామ్స్‌ను 14-01-2022న BSNL విడుదల చేసింది.

18. దేశవ్యాప్తంగా 3899 మంది ఉద్యోగులు ఈ పెన్షన్ పథకం పొందటానికి అప్లికేషన్‌లు పెట్టుకోవాల్సివుంది.

**BSNL సూపర్ ఎన్యుయేషన్ పెన్షన్ స్కీమ్‌లో ఉద్యోగి ఈ క్రింది 10 ఆప్షన్స్‌లలో ఒక దానిని ఎంచుకోవాలి**

1. ఉద్యోగి బ్రతినంతకాలం పెన్షన్ వస్తుంది. తదనంతరం కార్పస్ ఏమికాదు మరియు నామినికి ఎటువంటి చెల్లింపులుండవు.
2. ఉద్యోగి బ్రతికినంత కాలం వస్తుంది. తదనంతరం కార్పస్ నామినికి చెల్లిస్తారు.
3. ఉద్యోగికి 5 సంవత్సరాలపాటు బ్రతికిన/లేకపోయినా ఫిక్స్ (స్థిరమైన) పెన్షన్ వస్తుంది తరువాత బ్రతికినంతకాలం పెన్షన్ వస్తుంది. తదనంతరం నామినికి ఎటువంటి చెల్లింపులు ఉండవు.
4. ఉద్యోగికి 10 సంవత్సరాల పాటు బ్రతికిన/లేకపోయినా ఫిక్స్ (స్థిరమైన) పెన్షన్ వస్తుంది తరువాత బ్రతికినంతకాలం పెన్షన్ వస్తుంది. తదనంతరం నామినికి ఎటువంటి చెల్లింపులు ఉండవు.
5. ఉద్యోగికి 15 సంవత్సరాల పాటు బ్రతికిన/లేకపోయినా ఫిక్స్ (స్థిరమైన) పెన్షన్ వస్తుంది. తరువాత బ్రతికినంతకాలం పెన్షన్ వస్తుంది. తదనంతరం నామినికి ఎటువంటి చెల్లింపులు ఉండవు.
6. ఉద్యోగికి 20 సంవత్సరాల పాటు బ్రతికిన/లేకపోయినా ఫిక్స్ (స్థిరమైన) పెన్షన్ వస్తుంది. తరువాత బ్రతికినంత కాలం పెన్షన్ వస్తుంది. తదనంతరం నామినికి ఎటువంటి చెల్లింపులు ఉండవు.
7. ఉద్యోగికి బ్రతికినంతకాలం పెన్షన్ వస్తుంది. ప్రతి సంవత్సరం 3% పెన్షన్ పెరుగుతుంది. తదనంతరం నామినికి ఎటువంటి చెల్లింపులు వుండవు
8. ఉద్యోగికి బ్రతికినంతకాలం పెన్షన్ వస్తుంది. తదనంతరం తన భార్య/భర్తకు 50% పెన్షన్ ఇస్తారు. నామినికి కార్పస్ మరియు ఎటువంటి చెల్లింపులు ఉండవు.
9. ఉద్యోగికి బ్రతికినంతకాలం పెన్షన్ వస్తుంది. తదనంతరం తన భార్య/భర్తకు 100% పెన్షన్ ఇస్తారు. నామినికి కార్పస్ మరియు ఎటువంటి చెల్లింపులు ఉండవు.
10. ఉద్యోగికి బ్రతికినంతకాలం పెన్షన్ వస్తుంది. తదనంతరం తన భార్య/భర్తకు 100% పెన్షన్ ఇస్తారు. నామినికి కార్పస్ చెల్లిస్తారు.

**(గమనిక : ఎంచుకున్న ఆప్షన్ బట్టి పెన్షన్ మార్పు జరిగింది గమనించగలరు)**

భవదీయులు

తేది.01-02-2022
విజయవాడ

**(కర్లపూడి అంజయ్య)**
సర్కిల్ కార్యదర్శి
**NFTE- BSNL-A.P.** సర్కిల్